www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 1 ఏప్రిల్ 2025
5
తూర్పుగోదావరి

పెట్రోల్ బంకును ప్రారంభించిన మంత్రి దుర్గేష్

ప్రజాశక్తి - పెరవలి
మండలంలోని ఉసులుమర్రు గ్రామంలో నిడదవోలు- నరసాపురం మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మట్టా వారి హెచ్‌పి పెట్రోల్ బంక్‌ను పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సోమవారం ప్రారంభించారు. ఆయన వెంట జనసేన మండల అధ్యక్షుడు పిప్పర రవికుమార్, జిల్లా కార్యదర్శి తూల చినబాబు, నాయకులు పుల్లా ఆదిశేఖర్, ఎం.చక్రధర్రావు, టి.జాన్, పి.నాగేశ్వరరావు, ఎన్.శ్రీనివాస్, చక్రవర్తి, సంగీత, నాగు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ ప్రారంభిస్తున్న మంత్రి

చెరువులో అక్రమ నిర్మాణాలు

హైకోర్టు ఉత్తర్వులు తుంగలోకి..

పట్టని రెవెన్యూ,పంచాయతీ అధికారులు

ప్రజాశక్తి - సీతానగరం
సీతానగరం మండలం రఘుదేవపురంలో చెరువు ఆక్రమణ వివాదం తీవ్రరూపం దాల్చింది. తన్నీరు రాజు, తన్నీరు నూకరాజు, తన్నీరు జయమ్మ, తన్నీరు రజని అనే వ్యక్తులు చెరువులో అక్రమంగా ఇంటినిర్మాణాన్ని చేపట్టడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, వాటిని లెక్కచేయకుండా నిర్మాణాలు కొనసాగించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రఘుదేవపురం గ్రామంలో సర్వే నెంబర్ 51లో 12.57 ఎకరాల్లో ఊర చెరువు ఉంది. ఈ చెరువుపై ఆక్రమణదారుల కన్ను పడింది. ఆక్రమణలతో చెరువు విస్తీర్ణం క్రమంగా తగ్గుతూ వస్తోంది. ఈ విషయంపై కొంత మంది పర్యావరణ వేత్తలు, స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆక్రమణ దారులు చెర నుంచి చెరువును కాపాడాలని పలు మార్లు ఫిర్యాదు చేశారు. దీంతో మండల సర్వేయర్ గౌతం ఆధ్వర్యంలో సర్వే చేశారు. సుమారు 3 ఎకరాల వరకూ ఆక్రమణకు గురైందని గుర్తించారు. కాని నేటి వరకూ ఆక్రమణ దారులపై ఎలాంటి చర్యలూ లేవు. కనీసం నోటీసు ఇచ్చిన దాఖలాలు కూడా లేవు. దీంతో రెవెన్యూ, పంచాయతీ అధికారులపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. చెరువును కాపాడాలని హైకోర్టును సైతం గ్రామస్తులు ఆశ్రయించారు. వెంటనే ఆక్రమణలను నిలిపేయాలని హైకోర్టు పంచాయతీ, రెవెన్యూ, ఇరిగేషన్, అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. కాని నేటికీ ఇవి అమలుకు నోచుకోలేదు.

చెరువులో నిర్మిస్తున్న అక్రమ కట్టడం

అధికారుల నిర్లక్ష్యం

ఈ అక్రమ నిర్మాణాలపై ఇరిగేషన్, పంచాయతీ, రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హైకోర్టు ఉత్తర్వులను సైతం అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి చెరువులో అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

పర్యావరణ నిబంధనల ఉల్లంఘన

చెరువులో నిర్మాణాలు చేపట్టడం ద్వారా ఎన్‌జిటి నిబంధనలను కూడా ఉల్లంఘిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని, భవిష్యత్తులో వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఈ వ్యవహారంలో న్యాయస్థానం తక్షణమే జోక్యం చేసుకుని, చెరువు ఆక్రమణలను నిలుపుదల చేయాలని, అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

చెరువును పరిశీలిస్తున్న మంత్రి దుర్గేష్

తాగునీటి ఎద్దడి నివారణా చర్యలు భేష్

పర్యాటక మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి - ఉండ్రాజవరం
రోజురోజుకు తీవ్ర మవుతున్న ఎండ వేడిమితో ఎటువంటి నీటి ఎద్దడి లేకుండా ప్రజల దాహార్తిని తీర్చేందుకు పంచాయతీ తీసుకున్న నిర్ణయం హర్షణీయమని మంత్రి కందుల దుర్గేష్ ప్రశంసించారు. మండలంలోని సూర్యారావు పాలెం గ్రామ ఊర చెరువు ద్వారా ఇంటింటికి తాగునీరు అందించే కార్యక్రమానికి సోమవారం ఆయన కొబ్బరికాయ కొట్టి, ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మెండే లలితకుమారి, ఉపసర్పంచ్ నందిన శ్రీనివాసు చెరువు తవ్వకం పనుల గురించి మంత్రికి వివరించారు. సుమారు 6 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న నీటిని పూర్తిగా తొలగించి, కాలువ నీటిని చెరువులోకి నింపి, స్టోరేజ్ ఫిల్టర్ల ద్వారా శుద్ధి చేసిన తాగునీరు ఇంటింటికీ పంపిణీ చేస్తామని తెలిపారు. సూర్యారావుపాలెంతో పాటు పరిసర ప్రాంతాల్లోని దువ్వ, పసలపూడి, రెడ్డి చెరువు గ్రామస్తులు తాగునీరు కోసం ఈ చెరువును ఉపయోగిస్తారన్నారు. రూ.2.50 లక్షళ దాతల ఆర్థిక సాయంతో చెరువు చుట్టూ ఐదు రేవులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో పాడైపోయిన డ్రెయినేజీ వ్యవస్థను పునర్నిర్మించాలని గ్రామస్తులు కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు. అనంతరం చెరువు వద్ద అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జెఎస్‌పి మండల అధ్యక్షులు, కూటమి నాయకులు, తహాశీల్దార్, ఎంపిడిఒ తదితరులు పాల్గొన్నారు. .

'బాధ్యత' ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు

ప్రజాశక్తి-కడియం
సంస్కృతి, సంప్రదాయాలు తెలుగువారి సొత్తని బాధ్యతా సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గిరజాల బాబు, కడియం మాజీ సర్పంచ్ గిరజాల రామకష్ణ తులసి దంపతులు అన్నారు. బాధ్యతా సేవా సంస్థ ఆధ్వర్యంలో కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉగాది వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ పూర్వీకులు ఇలాంటి పండుగలు ఏర్పాటు చేశారన్నారు. సమాజంలో అందరూ కలిసి ఇలాంటి పండుగలు జరుపుకోవడం వల్ల సామరస్యత ఏర్పడుతుందన్నారు. వివిధ రంగాల్లో నిష్ణాతులైన 12 మందికి గిరజాల బాబు తండ్రి దివంగత గిరజాల కృష్ణారావు పేరిట విశిష్ట ప్రతిభా సేవా పురస్కారాలు అందించారు. వీరిలో వేమగిరి పరమహంస యోగానంద నేత్రాలయ వైద్య నిపుణురాలు యర్రా హేమలతా దేవి, టిటిడి వికానస పండితులు ఖండవిల్లి రాధాకృష్ణమాచార్యులు, రైతు సత్తి భాస్కర్ రెడ్డి, ప్రకృతి వైద్యులు శెట్టి సత్తిబాబు, పారిశుధ్య కార్మికులు బొచ్చ అప్పారావు, మట్టి కుండలు తయారీ దారుడు పసలపూడి రంగారావు, హోమియో వైద్యులు నక్కా గంగారావు, నాటక కళాకారులు చించినాడ పుల్లారావు, పాడి రైతు ఆకుల మునియ్య, ప్రముఖ వాస్తు సిద్ధాంతి ముసునూరి వెంకటరమణ, రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ కార్యదర్శి పెళ్లూరి రమేష్, శతాధిక రక్తదాత షేక్ వల్లీమీరా తదితరులకు పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు యాదల సతీష్‌చంద్రస్టాలిన్, గిరజాల నాగేశ్వరరావు, తాడాల చక్రవర్తి, తిరుమల శెట్టి శ్రీనివాస్, ఊటుకూరి శైలజా, సాపిరెడ్డి సూరిబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు..

పురస్కార గ్రహీతలతో నిర్వాహకులు

సోషల్ మీడియాలో పోస్టులపై పోలీసులకు విఆర్ఒ ఫిర్యాదు

ప్రజాశక్తి - సీతానగరం
ఇటీవల మరణించిన ప్రవీణ్ కుమార్ పగడాల గురించి సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీతానగరం విఆర్ఒ కె.అఖిల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్టాగ్రామ్‌లో 'పగడాల పగిలిందా' అనే శీర్షికతో ఉన్న రీల్స్, ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ద్వారా ప్రవీణ్ కుమార్ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించారని, ప్రజల మనోభావాలను దెబ్బతీసి, విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పోస్టులు పెట్టిన 'పార్వతి ఆన్ ఇన్‌స్టాగ్రామ్' అనే ఖాతాదారుపై చర్యలు తీసుకోవాలని, అలాగే ఈ పోస్టులను ప్రోత్సహించిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని అఖిల్ కోరారు. ఈ మేరకు అఖిల్ అందించిన స్క్రీన్ షాట్స్, ఫోటోలను పోలీసులు పరిశీలిస్తున్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

గండి స్వామిప్రసాద్‌కు ప్రభుత్వ సాహితీ పురస్కారం

ప్రజాశక్తి-కడియం
కడియం మండలం జేగురుపాడుకు చెందిన అభ్యుదయ సాహితీవేత్త, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గండి స్వామిప్రసాద్‌కు ప్రభుత్వ సాహితీ పురస్కారం దక్కింది. ప్రభుత్వం ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఉగాది వేడుకల్లో కలెక్టర్, సాంస్కృతిక మండలి జిల్లా అధ్యక్షురాలు పి.ప్రశాంతి, ఎంఎల్‌సి సోము వీర్రాజు, ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని స్వీకరించినట్లు స్వామిప్రసాద్ తెలిపారు. కవితలు, సామాజిక వ్యాసాల ద్వారా చేస్తున్న సాహితీ సేవలను గుర్తించి ఈ పురస్కారం అందించారు. ఈ సందర్భంగా జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్‌చంద్రస్టాలిన్, ఉప సర్పంచ్ పాతూరి రాజేష్, అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు ప్రొఫెసర్ తరపట్ల సత్యనారాయణ, రచయితల సమితి జిల్లా కార్యదర్శి బిహెచ్‌పివి.రమాదేవి తదితరులు అభినందనలు తెలియజేశారు..

ఉద్యోగ నియామక పత్రాల అందజేత

ప్రజాశక్తి-గోకవరం
క్యాంపస్ సెలక్షన్స్‌లో ఎంపికైన ఆదర్శలో నాలుగో సంవత్సరం చదువుతున్న బి.ఫార్మసీ విద్యార్థులకు ఆఫర్ లెటర్లను ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్ చైర్మన్ కనకరాజు ఆధ్వర్యంలో సోమవారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, కామరాజుపేట సర్పంచ్ అడపా వెంకట్రావు హాజరయ్యారు. విద్యార్థులకు ఆఫర్ లెటర్లు అందించారు. అనంతరం ఆదర్శ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్‌కుమార్‌ను శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భరత్ కుమార్ మాట్లాడుతూ ఆదర్శ విద్యార్థులకు చదువుతుండగానే ఉద్యోగాలకు ఎంపికవ్వడం అభినందనీయమన్నారు. చైర్మన్ కనకరాజుతో తనకు నాలుగు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. మారుమూల గ్రామంలో ఇటువంటి కాలేజీని స్థాపించి దిగ్విజయంగా విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా ప్రోత్సహిస్తున్న ఆదర్శ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ త్రినాథరావు, ట్రైనర్ ప్రేమ్‌కుమార్, టిడిపి సీనియర్ నాయకులు పిర్ల వెంకటేశ్వరరావు, మరిచర్ల బాబి, మైలవరపు రాఘవేంద్ర, కాలిన వాసు, పాల్గొన్నారు.

'సంకల్పం' ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి- కడియం
తన, మన, పర బేధాలు లేకుండా అందరికీ తమకున్నంత పరిధిలో సేవాలందిస్తూ, మరోపక్క వివిధ సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ, సామాజిక బాధ్యతలు నిర్వహిస్తున్నారు "సంకల్పం" సేవాసంస్థ సభ్యులు. కడియం మండలం కడియపులంక సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ కార్యాలయం నందు సోమవారం 'సంకల్పం' ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు, 'సంకల్పం' వ్యవస్థాపకులు యడ్ల వరప్రసాద్, గంధం శంకర్, సత్య, భానుశ్రీ, సూరిబాబు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణాన్ని నిలుపుతుందన్నారు. హెల్మెట్ ధరించడం ద్వారా స్వీయ రక్షణతో ప్రాణం కాపాడుతుందన్నారు. అలాగే రక్త దాతలకు హెల్మెట్లు అందించడం అభినందించదగ్గ విషయమన్నారు. హరిత సంకల్పం అధ్యక్షులు గాధ నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ "సంకల్పం" సేవా సంస్థ ద్వారా ఇప్పటి వరకూ సుమారు 7,200 యూనిట్ల రక్తాన్ని సేకరించి, వివిధ బ్లడ్ బ్యాంక్‌లకు అందించామన్నారు. శిబిరంలో అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసిన దాతలకు, రక్త సేకరణకు సహకరించిన రాజమహేంద్రవరం సంజీవని బ్లడ్ బ్యాంకు నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. కుమారుడు తాడాల వీరబాబు జ్ఞాపకార్థం హెల్మెట్లు అందించిన తల్లిదండ్రులు తాడాల వెంకట రమణ (శ్రీను), సూర్య కుమారిలకు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడియం ఎస్ఐ దుర్గాప్రసాద్, సర్పంచ్ పాటంశెట్టి రాంజీ, నర్సరీ అసోసియేషన్ అధ్యక్షులు రత్నం అయ్యప్ప, మాజీ అధ్యక్షులు మల్లు పోలరాజు, బొరుసు సుబ్రహ్మణ్యం, గెడ్డం శివ, ఆకుల భాస్కరరావు, తిరుమల హరి,వారా దొరబాబు, పుల్లా బ్రదర్స్, నర్సరీ అసోసియేషన్ సభ్యులు, సంకల్పం టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

రక్త దాతలకు హెల్మెట్లు పంపిణీ చేస్తున్న సిఐ వెంకటేశ్వరరావు తదితరులు

ప్రవీణ్ పగడాల మృతిపై ర్యాలీలు

ప్రజాశక్తి - సీతానగరం
సీతానగరంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మతిపై క్రైస్తవ సంఘాలు ర్యాలీ నిర్వహించాయి. చినకొండేపూడిలోని రెవరెండ్ జాబేజ్ చర్చిలో సోమవారం మండల పాస్టర్ల సంఘం సమావేశమైంది. అనంతరం సీతానగరం సెంటర్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. పాస్టర్ ప్రవీణ్ మతిపై పారదర్శక విచారణ జరిపి నిజానిజాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు. ప్రవీణ్ మతికి సంతాపం తెలుపుతూ నినాదాలు చేశారు.

-కడియం : పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ సభ్యులు, క్రైస్తవ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం కడియంలో లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సెంటర్ నుంచి దేవి సెంటర్ మీదుగా పోలీస్ స్టేషన్ వరకు క్రైస్తవులు శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నాగ దుర్గాప్రసాద్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫెలోషిప్ ఉపాధ్యక్షులు కరుణాకర్, నగర ప్రాంతీయ చైర్మన్ డి.పరంజ్యోతి, ఎఐసిసి రీజినల్ చైర్మన్ జయశీల్, మండల అధ్యక్షుడు బిషప్ సొలోమోను, కడియం మండల పాస్టర్ సంఘం అధ్యక్షుడు మూడీ, పాల్గొన్నారు.

రంజాన్ సందర్భంగా పాయసం పంపిణీ

ప్రజాశక్తి - చాగల్లు
'మానవత' ఆధ్వర్యంలో సోమవారం రంజాన్ సందర్భంగా జానీ భాషా దాతృత్వంతో కీర్ పాయసం పంపిణీ చేశారు. అలాగే ఉచిత మజ్జిగను అందించారు. ఎన్ఆర్ఐ, మానవత డైరెక్టర్ ఆతుకూరి వెంకటేశ్వరరావు, ఉషారాణి దంపతుల సాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండవ రోజు చలివేంద్రం పంచాయతీ వారి సహకారంతో మానవత వారి ఆధ్వర్యంలో నిర్వహించామని చైర్మన్ జుజ్జవరపు వెంకటకృష్ణ ప్రసాద్ తెలిపారు

తోఫాను అందిస్తున్న రమేష్

రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం గ్రామంలోని ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను అందించాని జెఎస్‌పి చిలకలపాడు గ్రామ అధ్యక్షులు గోడే రమేష్ తెలిపారు. ఐదేళుగా చిలకపాడులో ముస్లిములెకు ఈ తోఫా అందిస్తున్నామన్నారు. బియ్యం, సేమియా, పంచదార, జీడిపప్పు, కిస్మిస్, ఉల్లిపాయలు, సగ్గుబియ్యం, మంచి నూనె లతో కూడిన తోఫా ను సుమారు 40 కుటుంబాలకు పైగాఅ అందిచామన్నారు. ఈ సందర్భంగా జనసైనికులకు ఆ పార్టీ మండల అధ్యక్షుడు వీరమళ్ళ బాలాజీ కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి - తాళ్లపూడి
రంజాన్ పండుగను పురస్కరించుకొని తాళ్లపూడిలోని అబూ బకర్ మసీదులో అధ్యక్షులు సర్దార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పేదలకు వివిధ రూపాల్లో సాయం అందించారు. మసీదు నుంచి ప్రక్కిలంకలోని ఈద్గా వరకు ర్యాలీ నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లింలు పాల్గొన్నారు.

విఆర్ఎల రాష్ట్ర సదస్సు జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-నల్లజర్ల
తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న విఆర్ఎల రాష్ట్ర సదస్సు విజయవాడలో జరుగుతుందని సిఐటియు జిల్లా నాయకులు కొక్కిరిపాటి వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. విఆర్ఎలకు పే స్కేల్ ప్రకారం జీతాలు చెల్లించాలని, నిబంధనలకు విరుద్ధంగా వేసిన నైట్ డ్యూటీలను తక్షణమే ఆపాలని, విఆర్ఒ, అటెండర్, వాచ్ మెన్ రికార్డ్ అసిస్టెంట్ తదితర ఖాళీ పోస్టుల్లో అర్హులైన విఆర్ఎలకు ప్రమోషన్లు ఇవ్వాలని, అటెండర్,వాచ్ మెన్ ప్రమోషన్లలో 70 శాతం పోస్టులు విఆర్ఎలకు కేటాయించాలని నినదించారు. నామినీలను విఆర్ఎలుగా గుర్తించాలని ఏళ్ల తరబడి ప్రభుత్వాన్ని వేడుకుంటున్నా పట్టించుకోవడం లేదన్నారు. న్యాయమైన డిమాండ్స్ సాధన కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు విజయవాడలో రాష్ట్ర సదస్సు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా పిడిఎస్ మాజీ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు హాజరౌతారని తెలిపారు. దీన్ని జయప్రదం చేయాలని కోరారు.

మహిళా టీచర్లకు ఘన సన్మానం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం
ఎస్‌టియు జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం రాజమహేంద్రవరంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలానికి చెందిన మహిళా ఉపాధ్యాయులు పి.కుసుమ, కె.శిరీష ఘన సన్మానం అందుకున్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఉత్తమ సేవలందించిన మహిళలను గుర్తించి, ప్రోత్సహించేందుకు ఏర్పాటుచేసిన సదస్సులో వారు మెమెంటోలు అందుకున్నారు. ఈ సందర్భంగా కుసుమ మాట్లాడుతూ ఎస్‌టియు రాష్ట్ర నాయకుల సూచన మేరకు, జిల్లాలోని ప్రతి మండలం నుంచి ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేశారన్నారు.

కార్టూనిస్ట్ శేఖర్‌కు సత్కారం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం
ఉగాని నేపథ్యంలో రాజమహేంద్రవరంలో నిర్వరహించిన ఉగాని వేడుకల్లో ప్రముఖ కార్టూనిస్ట్ శేఖర్‌ను ఘనంగా సత్కరించారు. ఆయన 48 ఏళ్లుగా 70వేలకు పైగా కార్టూన్ల వేసి వ్యంగ్య చిత్రకళారంగంలో చేసిన విశేష కృషికి 'ఉగాది కళారత్న'పేరుతో అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజానగరం ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ, ఎంఎల్‌సి సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

'గురుకులం'లో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పెంపు

ప్రజాశక్తి-గోకవరం
ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశం పొందేందుకు దరఖాస్తు గడువును ఈ నెల 6వ తేదీ వరకూ పొడిగించారని భూపతిపాలెం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రవి తెలిపారు. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోనివారుంటే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 25న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. వివరాలకు 8762625028 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

మాజీ సైనికులు సంక్షేమ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - సీతానగరం
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం విజయవాడలోని స్వాతంత్ర్య సమరయోధుల భవనంలో ఘనంగా జరిగింది. వంగలపూడి గ్రామానికి చెందిన సూరెడ్డి శివ కుమార్ ఈ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అడహక్ కమిటీ కన్వీనర్ కె.గోవిందరావు సూచనల మేరకు, గౌరవాధ్యక్షులు అన్నే రామారావు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. తాండ్ర సాంబశివరావు రాష్ట్ర అధ్యక్షునిగా, పట్నం విశ్వేశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ గా, డాక్టర్ సూరెడ్డి శివకుమార్ ప్రధాన కార్యదర్శిగా, ఇళ్ల మన్మధరావు జాయింట్ సెక్రటరీగా, కె.ఉమామహేశ్వరరావు ట్రెజరర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ, రాష్ట్రంలోని మాజీ సైనికుల సమస్యలపై పోరాడటానికి, వారికి అందవలసిన సంక్షేమ పథకాలు అందేలా నూతన కమిటీ కృషి చేస్తుందన్నారు. మాజీ సైనికుల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటుకు అంగీకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌లకు నూతన కమిటీ ధన్యవాదాలు తెలిపింది.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల మాజీ సైనికులు నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు.

కార్టూ'నిజం'



'అవినీతి పునాదిపై స్థాపించిన పార్టీ వైసిపి'

ప్రజాశక్తి- నల్లజర్ల
అవినీతి పునాదులపై స్థాపించిన పార్టీ వైసిపి అని జనసేన ప్రోగ్రామింగ్ జిల్లా కమిటీ అధ్యక్షులు. కవులూరు సత్తిబాబు అన్నారు. ఇటీవల జనసేన పార్టీపై సాక్షి పత్రికతో పాటు ఎన్‌టివిలో వచ్చిన కథనాలపై సోమవారం ఆ పార్టీ నాయకులు స్పందించారు. సాక్షి మీడియా కావాలని గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీపై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తుందని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి, ఆవుపాడు సర్పంచ్ అచ్యుత సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. సోమవారం నల్లజర్ల మండలం కాకర్ల కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం నిర్వహించారు. తొలుత కవులూరు సత్తిబాబు మాట్లాడారు. విజయవాడ వరద బాధితులకు సేకరించిన విరాళాల్లో అవినీతి జరిగిందని తప్పుడు వార్తలు ప్రచారం చేయడం శోచనీయమన్నారు. ఇలాంటి అసత్య ప్రచారాలను నమ్మే స్థితిలో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు లేరన్నారు. వైసిపిని, సాక్షిని ప్రజలు ఎప్పుడో బహిష్కరించారన్నారు. అవి మూతపడే రోజులు దగ్గరున్నాయన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాండ్రపాటి రాజు, నాయకులు రుద్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భరత్‌కుమార్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి-గోకవరం
జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నియమితులైన కామరాజు పేటకు చెందిన ఆడపా భరత్‌కుమార్‌ను టిడిపి మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టాన్ని గుర్తించే ఏకైక పార్టీ టిడిపి అన్నారు. బలహీన వర్గాలకు పెద్ద పీట వేస్తుందన్నారు. పార్టీకి భరత్ కుమార్ చేసిన సేవలను గుర్తించి ఆయనను మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ ఆదేశాల మేరకు నియమించారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గోకవరం పట్టణ ఉపాధ్యక్షులు పాలాడి శ్రీనివాసరావు, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు మోర్తా చిట్టి బాబు, టిడిపి సీనియర్ నాయకులు ఎం.ఆనంద్, వి.యేసు, చీకట్ల సత్యానందం, సామంతుల పాపారావు పెద వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

దళిత యువకునిపై దాడి..

ప్రజాశక్తి-కాట్రేనికోన

తీర ప్రాంత మత్స్యకార గ్రామమైన బలుసుతిప్ప గ్రామంలో దళిత యువకునిపై మరో సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి దాడి చేయడంతో ఎస్‌సి, ఎస్‌టి ఎట్రాసిటీ కేసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అవినాష్ తెలిపారు. గ్రామానికి చెందిన నిమ్మిళ్ల నాగరాజు ఆర్‌డబ్ల్యుఎస్ ప్రాజెక్టులో కాంట్రాక్ట్ కార్మికుడిగా పని చేస్తున్నారు. గ్రామ సర్పంచ్ మల్లాడి ఏడుకొండలు ఆదేశాల మేరకు పైప్ లైన్ పనులు చేస్తుండగా అదే గ్రామానికి చెందిన సంగాని వెంకటేష్, సంగాని వెంకటేష్, పెమ్మాడి వెంకటేశులు నాగరాజును కాలితో తన్ని పిడుగులు గుద్ది కులం పేరుతో దూషించి అవమానించారని నాగరాజు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం ముమ్మిడివరం ఏరియా హాస్పిటల్‌కు వెళ్లి వైద్యం చేయించుకోగా మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తీసుకెళ్లినట్లు సమాచారం. ఘటనపై అట్రాసిటీ కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. దోషులను వెంటనే అరెస్టు చేసి నాగరాజుకు న్యాయం చేయాలని దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - రాజానగరం

రాజమహేంద్రవరం రూరల్ కొంతమూరు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు హుకుంపేటకు చెందిన ఉర్దు నాగబాబు గ్యాస్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. కొంతమూరుకు చెందిన ఒంటెద్దు వెంకటేష్ సెకండ్ షో చూసి తిరిగి ఇంటికి వెళ్లేందుకు ర్యాపిడో వెహికల్ బుక్ చేసుకున్నాడు. దీంతో నాగబాబు బైకుపై వెంకటేష్‌ను ఎక్కించుకుని బయలుదేరాడు. కొంతమూరు సమీపానికి వచ్చే సరికి వారి బైకును వెనుకనుంచి కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో నాగబాబు(44), వెంకటేష్(29) సంఘటనా స్థలంలోనే మతి చెందారు. కారులో నలుగురు యువకులు మద్యం మత్తులో ఉన్నారని స్థానికులు తెలిపారు. రాజానగరం పోలీసులు కేసు నమోదు చేశారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

గొల్లప్రోలు రైల్వేస్టేషన్ వద్ద రైల్ నుంచి జారిపడి ఒక వ్యక్తి మృతి చెందాడు. తుని రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...విశాఖ జిల్లా మర్రిపాలెంకు చెందిన కోటమల్లు అనిల్ కుమార్(34) కుటుంబ సభ్యులతో కలిసి విజయవాడ వెళుతుండగా అతడు రైలులోని వాస్ బేసిన్ దగ్గరికి రావడంతో ప్రమాదవశాత్తు జారి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన అతను అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన ప్రాంతానికి తుని రైల్వే పోలీసులు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గొల్లప్రోలు రైల్వే స్టేషన్ మాస్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తుని రైల్వే ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

గడ్డి ట్రాక్టర్, రెండు తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని ఆర్‌బి.కొత్తూరులో సోమవారం సాయంత్రం గడ్డి లోడుతో ట్రాక్టర్‌కు విద్యుత్ వైర్లు తగిలి మంటలు వ్యాపించాయి. ఈ మంటలు విస్తరించి సమీపంలోని రెండు తాటాకు ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం తెలిసిన వెంటనే అగ్ని మాపక కేంద్రం అధికారి శ్రీహరి జగన్నాథ్ ఆధ్వర్యంలో సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో ఈపి శ్రీను, ఈపి సింహాద్రి కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని వేట్లపాలెం వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద వేగంగా వచ్చిన కారు మోటార్ సైకిల్‌ను ఢీకొట్టిన సంఘటనలో భార్యాభర్తలు తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానిక పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం వేట్లపాలెం గ్రామానికి చెందిన భార్యాభర్తలు గుదే వీర వాహిని, ఉదయలక్ష్మీనారాయణ మోటార్ సైకిల్‌పై కాకినాడ వెళుతుండగా వేట్లపాలెం నుంచి కాకినాడ వైపు వెళ్తున్న కారు బిక్కవోలు వైపు ఎదురుగా వస్తూ అదుపుతప్పి మోటార్ సైకిల్‌ను బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న భార్యభర్యాలు తీవ్ర గాయాలు అయ్యాయి. భర్త పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వీరిని కాకినాడలోని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీమోహన్ తెలిపారు.

ఘనంగా సిరిబొమ్మ తీర్థం

రామచంద్రపురం : ఉగాది సందర్భంగా ద్రాక్షారామంలోని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద సిరి బొమ్మ తీర్థం నిర్వహించారు. అమ్మవారి విగ్రహాన్ని సిరిమానుకు కట్టి దానిని ఆలయం బయట పెద్ద కర్రకు కట్టి యాత్రికుల దర్శనార్థం ఆ కర్రను తిప్పుతారు. ద్రాక్షారామ పరిసర ప్రాంతాలు నుండి పెద్ద ఎత్తున మహిళలు పిల్లలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న ఈ సాంప్రదాయ సిరి బొమ్మ తీర్థం నేటికీ కొనసాగడం విశేషం.

కల్యాణోత్సవాలకు శ్రీకారం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి కల్యాణోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 7వ తేదీ నుండి వారం రోజులు పాటు జరిగే తీర్థ కల్యాణ ఉత్సవాలకు ఆదివారం శ్రీకారం చుట్టారు. ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్ రావు, ఆలయ ప్రాంగణంలో శాస్త్రోత్తకంగా పందిరి రాటకు పూజలు చేసి ఉత్సవాలను ప్రారంభించారు.

నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి -మామిడికుదురు

మామిడికుదురు గ్రామ దేవత నుకాలమ్మ ను పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. జాతర పురస్కరించుకొని సోమవారం నయినాల కుటుంబ సభ్యుల అధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు. నయినాల రాఘవులు, వెంకట రెడ్డి, జగన్నాథం, రంగారావు, బుల్లియ్య, గోపాలరావు వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానంలో సుమారు మూడు వేలమంది పైగా పాల్గొన్నారు.

కూలి డబ్బులు చెల్లించండి

ప్రజాశక్తి - తుని

కూలీలతో మాట్లాడుతున్న శ్రీనివాస్

ఉపాధి కూలీలకు చెల్లించాల్సిన కూలి బకాయిలను తక్షణమే చెల్లించాలని సిఐటియు నాయకుడు నక్కల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని హెచ్.కొత్తూరు గ్రామంలో ఉపాధి కూలీలను కలిశారు. కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు గత 12 వారాల నుంచి కూలి డబ్బులు చెల్లించడం లేదన్నారు. రెక్కాడితే గాని కడుపునిండని నిరుపేద కుటుంబాలకు కూలి డబ్బులు చెల్లించడంలో నిర్లక్ష్యం తగదని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఎండల తీవ్రత తట్టుకోవడానికి టెంట్లు వేయించాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని, కార్మికులకు పలుగు, పారా, తట్ట, పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఉపాధి హామీ కార్మికుల బకాయి డబ్బులు విడుదల చేయాలని లేనిపక్షంలో మండల పరిషత్ కార్యాలయాన్ని ముఎండిఓ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఉత్తమ సేవకులకు ఉగాది పురస్కారాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

అవార్డులు అందజేస్తున్న మట్టే శ్రీనివాస్

పట్టణ పరిసర ప్రాంతాలలో విశేష సేవలు అందిస్తున్న పలువురికి లలిత ఇండస్ట్రీస్ సంస్థ ఉగాది సేవా పురస్కారాలను అందజేసింది. ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనంలో గ్రంధి రాజేష్ అధ్యక్షతన జరిగిన ఉపాధి వేడుకల్లో మన ఇల్లు బాధ్యత ట్రస్ట్ వ్యవస్థాపకులు అల్లవరపు వీర వెంకట సత్యనారాయణ, మన పెద్దాపురం ఫేస్‌బుక్ అడ్మిన్ పెదిరెడ్డి నరేష్, మిషన్ అన్నపూర్ణ సహాయనిధి వ్యవస్థాపకులు దేవత రాజేష్‌కుమార్, సాయి సేవ గ్రూప్ సభ్యులు అద్దేపల్లి సీతారాంలకు ఉగాది పురస్కారాలను లలితా ఇండస్ట్రీస్ అధినేతలు మట్టే ప్రసాద్‌బాబు, మట్టే శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీతలు చేస్తున్న సేవా కార్యక్రమాలను మట్టే శ్రీనివాస్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు, కార్యదర్శి గ్రంధి గోపాల్, కోశాధికారి శ్రీరామ్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

పరస్పర అంగీకారంతోనే సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - కాజులూరు

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

పరస్పర అంగీకారంతోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తహశీల్దార్ జి.రవీంద్రనాథ్ ఠాగూర్ అన్నారు. సోమవారం మండలంలోని కోలంక గ్రామంలో రీ సర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేళ్ల క్రితం భూ సర్వే జరిగిందని, దానిలో ఉన్న లోపాలను సరిచేసేందుకు రీ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో ప్రతి రైతు తన భూమిని పరిశీలించుకోవచ్చునని అన్నారు. ఏదైనా తేడా ఉంటే సంబంధిత సర్వే సిబ్బందిని సంప్రదించాలన్నారు. భూమిలో హెచ్చుతగ్గులు ఉంటే సంబంధిత సరిహద్దు రైతులు సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ నిరంజన్‌రావు, డిటి చందన, విఆర్‌ఒలు, సచివాలయ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

అందరికీ తాగునీటి సరఫరా

ప్రజాశక్తి - ఏలేశ్వరం

శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి గొల్లపల్లి బుజ్జి

ప్రతి ఒక్కరికి తాగునీటిని అందించే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపిపి గొల్లపల్లి బుజ్జి అన్నారు. సోమవారం స్థానిక జగనన్న కాలనీలో రూ.61.15 లక్షల వ్యయంతో శాశ్వత మంచినీటి పథకం ట్యాంక్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల జీవన మిషన్ నిధులతో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ మంచినీటి సరఫరా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలేరు డిసి సభ్యులు ఎస్‌జివి.సుబ్బరాజు, మాజీ జడ్‌పిటిసి జ్యోతుల పెదబాబు, పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ చిక్కాల లక్ష్మణరావు, కూటమి నాయకులు పెంటకోట శ్రీధర్, నూకతాటి ఈశ్వరుడు, స్థానికులు పాల్గొన్నారు.

ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఎంపిక

ప్రజాశక్తి - కోటనందూరు

వెంకటకృష్ణారావు

కోటనందూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటిని ఎంపిక చేశారు. మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు సోమవారం ఈ మేరకు ఒక ప్రకటనను విడుదల చేశారు. ఛైర్మన్‌గా కోటనందూరు గ్రామానికి చెందిన వెలగా వెంకటకృష్ణారావు, వైస్ ఛైర్మన్‌గా అల్లిపూడి గ్రామానికి చెందిన చింతకాలయ కొండబాబు, డైరెక్టర్లుగా మోపం సుభాషిణి, గంటాడ లోవరాజు, గుడివాడ భవానిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వెలగా వెంకటకృష్ణారావు మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా ఎంపిక చేసిన మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, ఎంఎల్‌ఎ యనమల దివ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన కమిటీకి కూటమి నాయకులు అభినందనలు తెలిపారు.

నృత్యకారుడు ప్రసాద్‌కు ఉగాది పురస్కారం

ప్రజాశక్తి - సామర్లకోట

పురస్కారాన్ని అందుకుంటున్న ప్రసాద్

అంతర్జాతీయ కూచిపూడి నృత్యకారుడు అలమండ ప్రసాద్ విశ్వగురు ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. కాకినాడలో జరిగిన కార్యక్రమంలో ఆయన విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. నృత్యకారుడు అలమండ ప్రసాద్‌ను పలువురు అభినందించారు.

సిఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని చంద్రమాం పల్లికి చెందిన పోతాబత్తుల సూరిబాబుకు గుండె ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు అయిన రూ.87,233 చెక్కును మండల టిడిపి అధ్యక్షులు కొత్తిమ్ వెంకటశ్రీనివాసరావు, సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, టిడిపి గ్రామ అధ్యక్షులు రేలంగి బుజ్జి, ఐటిడిపి అధ్యక్షులు రేలంగి వెంకట్రావు అందజేశారు.

దాతలకు సత్కారాలు

ప్రజాశక్తి - సామర్లకోట

భీమేశ్వరాలయంలో ఆలయ అభివృద్ధికి సహకరించిన పలువురు దాతలను ఉగాది పురస్కారాలతో సత్కరించారు. ఆలయ ఇఒ బల్ల నీలకంఠం ఆధ్వర్యంలో సుమారు 15 మంది దాతలకు దుస్సాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి, ప్రత్యేక ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మన్ కంటే జగదీష్‌మోహన్‌పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - కోటనందూరు

మండలంలోని భీమవరపుకోటలో సోమవారం వైష్ణవి ఆగ్రో ఇండస్ట్రీస్ అధినేత పోపూరి రాజారావు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మాజీ జడ్‌పిటిసి సభ్యులు పెంటకోట భాస్కర్‌సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాండవ రిజర్వాయర్ వైస్ ఛైర్మన్ మేడపరెడ్డి జోగుబాబు, అల్లంపల్లి నరసింహమూర్తి, బుద్ధ మోహన్‌పరమేశ్వరరావు పాల్గొన్నారు.

వెండి కవచం బహూకరణ

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని జార్జిపేటలో ఉన్న మహాలక్ష్మి అమ్మవారికి కంచి నాగేశ్వరరావు, సుభద్ర దంపతుల సంతానం కంచి బ్రదర్స్ రూ.4.60 లక్షల విలువ చేసే వెండి కవచాన్ని బహుకరించారు. కంచి బ్రదర్స్ నివాసం వద్ద అమ్మవారి గరగలకు పానుపు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రదర్శనగా అమ్మవారిని దర్శించుకుని కవచాన్ని ఆలయానికి అందజేశారు.

యోగాతో అనేక ప్రయోజనాలు

యానాం : యోగా వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పాలిటెక్నిక్ లెక్చరర్ డాక్టర్ జయవీరన్ అన్నారు. ప్రభుత్వ ఐటిఐలో నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా సోమవారం విద్యార్థులకు యోగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ రీజనల్ కోఆర్డినేటర్ సిహెచ్.కృష్ణసుధాకర్, వి.ఆనంద్, ఐటిఐ సిబ్బంది పాల్గొన్నారు.

యానాం వార్తలు

స్కోరర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు కొట్నాల

ప్రజాశక్తి - యానాం

స్థానిక రమాబాయి నగర్ గ్రామానికి చెందిన కొట్నాల పూర్ణ జయచంద్ర బెస్ట్ క్రికెట్ స్కోరర్ ఆఫ్ ది ఇయర్- 2025 అవార్డు దక్కించుకున్నారు. ఈ మేరకు పుదుచ్చేరి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 22వ వార్షికోత్సవ వేడుకల్లో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, యానాం క్రికెట్ అసోసియేషన్, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

'దాట్ల'కు కళా రత్న పురస్కారం

ఎపి ప్రభుత్వ ప్రతిష్టాత్మక కళారత్న(హంస) పురస్కారాన్ని సిఎం చంద్రబాబునాయుడు చేతులమీదుగా యానాంకు చెందిన ప్రముఖ కవి దాట్ల దేవదానం రాజు అందుకున్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో దాట్ల దేవదానంరాజు కళారత్న పురస్కారంతో పాటు హంస ప్రతిమ, రూ.50 వేల నగదు, ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళారత్న పురస్కారం అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. దాట్ల దేవదానంరాజును పలువురు కవులు, ఉపాధ్యాయులు, జనవిజ్ఞాన వేదిక, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు అభినందించారు.

జాతీయ పోటీలకు యానాం విద్యార్థి

స్థానిక శారదా విద్యానికేతన్ 10వ తరగతి విద్యార్థి తిరుమాడి నాగూరు 68వ జాతీయస్థాయి స్కూల్స్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు పుదుచ్చేరి రాష్ట్రం నుంచి ఎంపికయ్యాడని పాఠశాల హెచ్‌ఎం చిక్కాల వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మణిపూర్ రాష్ట్రంలో ఏప్రిల్ 7 నుంచి 12 వరకూ జరగనున్న అండర్ 17 బాలుర కేటగిరిలో విద్యార్థి పాల్గొంటాడని తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీలో నాగూరు బంగారు పతకం సాధించి జాతీయ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ప్రస్తుతం మణిపూర్ వెళుతున్న నాగూరుకు పుదుచ్చేరి ప్రభుత్వం ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఆర్థిక సాయం అందించారని తెలిపారు. నాగూరు, వ్యాయామ ఉపాధ్యాయుడు చింతా వెంకన్న, కోచ్‌లు మహేష్, పెసింగి శివరామకృష్ణలను మల్లాడి అభినందించారు. శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు కంచర్ల చిన్నబ్బాయి, కాపగంటి ఉమాశంకర్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

యానాంలో రంజాన్ పండుగ భక్తి శ్రద్ధలతో జరిగింది. చారిత్రక జామియా మసీదు, మసీదే కూబా వద్ద ముస్లింలు ప్రార్థనలు చేశారు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం స్థానిక బరేల్ గ్రౌండ్‌కు వెళ్లి సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ఎండి కాలేషా, తాజుద్దీన్ భాష, ఎస్‌కెఎం.జిలానీ, ఎండి సుభానీ, కరీమ్, జిలానీ, గౌస్ మొహుద్దీన్, మొహమ్మద్ అన్సారి, బిస్మిల్లా యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్తమ రైతులు, విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి - చాగల్లు

మార్కొండపాడులో సుంకవల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సప్తదశ వార్షిక పురస్కారాల్లో భాగంగా ఉగాది సందర్భంగా ఉత్తమ రైతులకు, మెరిట్ విద్యార్థులకు, అధికారుకుల పురస్కారాలు అందించారు. మంత్రి దుర్గేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సుంకవల్లి ఫౌండేషన్ ద్వారా 17 ఏళ్లుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఫౌండర్ సుంకవల్లి వెంకన్న చౌదరిని అభినందించారు ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు, శశి విద్యా సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ, మాజీ ఉపకులపతి పులపా సుబ్బారావు, డిఇఒ కంది వాసుదేవరావు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

వెంకన్న ఆలయంలో పంచాంగ శ్రవణం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి ఆలయంలో ఉగాది పర్వదినం పురస్కరించుకుని ఆదివారం పంచాంగ శ్రవణం నిర్వహించారు. శ్రీ సూరంపూడి ఫణి కుమార్ శర్మ పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సత్కారం, తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమాలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, టిడిపి మండల అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఆలయంలో ఆదివారం సినీ నటులు గౌతం రాజు, జోగి నాయుడు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సందడి చేశారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు .

'నడక సింహాసనం' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-అమలాపురం

పట్టణానికి చెందిన శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు, సాహితీవేత్త నల్లా నరసింహమూర్తి రచించిన 100వ నడక నానీల కవితా సంపుటి నడక సింహాసనం ద్వితీయ ముద్రణ పుస్తకాన్ని సోమవారం అమలాపురం ఎంపీ జిఎం.హరీష్ మాధుర్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. నరసింహమూర్తి రచించిన 112 నడక నానీల కవితా సంపుటాలు రచించి నడక సాహిత్యంలో నడక కవిగా గుర్తింపు పొందారన్నారు. సమాజ ఆరోగ్య పరిరక్షణ లోనూ, నడక ఉద్యమంలో తనదైన పాత్ర నిర్వహిస్తున్నందుకు నరసింహమూర్తిని ఎంపీ హరీష్ మాధుర్ అభినందించారు. కోనసీమ రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ బివివి.సత్యనారాయణ, శ్రీశ్రీ కళా వేదిక జిల్లా శాఖ సభ్యురాలు, రాష్ట్ర అంగన్‌వాడీ డ్వాక్రా సాధికార ఆర్గనైజింగ్ సెక్రటరీ మెండి కమల, ముత్తాబత్తుల వెంకటరమణ పాల్గొన్నారు.

పోలీసులకు ఘన సత్కారం

ప్రజాశక్తి - ఆలమూరు

తల్లిదండ్రులు బడికి వెళ్ళమని మందలించడంతో ఇల్లు వదిలి పారిపోయిన ఆరుగురు విద్యార్థులను జల్లెడ పట్టి క్షేమంగా ఇంటికి చేర్చిన పోలీసుల పాత్ర అభినందనీయమని ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు ప్రశంసించారు. ఖండ్రిగపేటకు చెందిన ఆరుగురు విద్యార్థులు తల్లిదండ్రుల మందలించారని ఈ నెల 24న ఇంటి నుంచి పరారవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. బంధుమిత్రుల వద్ద గాలించినా ఫలితం లేకపోవడంతో చివరగా ఈ నెల 29న పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. దీంతో ప్రభుత్వం తీవ్రంగా పరిగణించిందన్నారు. హోమ్ శాఖ మంత్రి అనిత స్వయంగా జిల్లా ఎస్‌పికి ఫోన్ చేసి పిల్లల ఆచూకీ కోసం ఆరా తీశారన్నారు. ఆలమూరు ఎస్ఐ కె.అశోక్, రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్, కొత్తపేట డిఎస్‌పి సుంకర మురళీమోహన్ తీసుకున్న చొరవ ఫలితమిచ్చిందన్నారు. ఆలమూరు పోలీస్ స్టేషన్ వద్ద సిఐ విద్యాసాగర్, ఎస్ఐ అశోక్‌కును ఘనంగా సత్కరించారు. జనసేన పార్టీ ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాసరావు, కెవి.సత్యనారాయణ రెడ్డి, ఈదల సత్తిబాబు, వంటిపల్లి సతీష్, ఈదల నల్లబాబు, రామానుజుల శేషగిరిరావు పాల్గొన్నారు.

మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేత

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఏప్రియల్ 8న జరిగే వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా సోమవారం అమరావతిలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి వెంకటేశ్వర స్వామి ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్ రావు కళ్యాణ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రిని ఆలయ డిసి సాలువతో సత్కరించి ఆహ్వాన పత్రికతో పాటు స్వామి చిత్రపటాన్ని అందజేశారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

పలుచోట్ల రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

ఆలమూరు ముస్లిముల పవిత్ర పండుగ రంజాన్‌ను మండల కేంద్రమైన ఆలమూరులో ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త, శ్రీమురళీకృష్ణ సంస్థల అధినేత, కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటిపల్లి పాపారావు హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజుల ఉపవాస దీక్షల అనంతరం సోమవారం రంజాన్ సందర్భంగా కండ్రిగ పేటలోని అల్‌హుదా మసీదులో సామూహిక ప్రార్థనలకు పెద్ద ఎత్తున ప్రార్థనలకు తరలి వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న మసీదును సుందరంగా తీర్చిదిద్దిన పాపారావుకు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సత్కరించారు. అనంతరం ముస్లిం సోదరులకు పాపారావు ఏర్పాటు చేసిన రంజాన్ కానుకలను అందజేశారు.

ముమ్మిడివరం రంజాన్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక హాస్పిటల్ రోడ్డులోని మసీద్ వద్ద మసిద్ జహారా, సున్ని జామియా ముస్లిములు ఉదయం నుండి ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక నమాజు చేసి ఖురాన్ పాటించారు. అనంతరం ఒకరినొకరు హద్దుకుని ఈద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన ప్రవక్త మౌలానా సయ్యద్ తాజీమ్, అబ్బాస్ రిజ్వీలు ఖురాన్ చదివి వినిపించారు. వారు మాట్లాడుతూ పేదలు, ఇరుగు పొరుగువారి పట్ల ప్రేమ దయాగుణంతో మెలగాలని, నిరుపేదలకు దాన ధర్మాలు చేయాలని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో కాజిమ్ హుస్సేన్, పేంటు సాహెబ్, అలీ అక్బర్, సాదఖ్ హుస్సేన్, గజంఫర్ హుస్సేన్, సయిద్ అలీ, గులేహసన్, భుట్టో, ఇర్ఫాన్, అలీ హసన్, ఖుర్షీద్ హుస్సేన్, హైదర్ అబ్బాస్, సాబు పాల్గొన్నారు.

మామిడికుదురు రంజాన్ వేడుకలను నగరంలో సోమవారం ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. మామిడికుదురులోని సున్నీ జామియా, షియా జామియా మసీదులలో మత ప్రభోధకులు అన్వర్ రిజ్వీ, షబ్బీర్ ఆలీ జైదీ, నగరంలోని పెద్దపంజేష మసీదులో మత ప్రబోధకులు మెహదీ హసన్ బెహిష్టి, మొగలికుదురు మసీదులో మహమ్మద్ ఇబ్రహీం రంజాన్ ప్రార్థనలు చేయించారు. పి.గన్నవరం ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు నగరం పెద్దపంజిష మసీదులో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు.

విద్యార్థులకు వేసవి తరగతులు

ప్రజాశక్తి -మామిడికుదురు

ఎపి బిసి, ఒబిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యాన ఏప్రిల్ 2వ తేదీ నుంచి అన్ని సామాజిక వర్గ విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు జిల్లా అధ్యక్షుడు గుబ్బల మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి కర్రి సుబ్బరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రంలో రాష్ట్ర అధ్యక్షుడు గుత్తుల వీరబ్రహ్మం, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చొల్లంగి శ్రీధర్ పర్యవేక్షణలో జరుగుతుందని తెలిపారు. బుధవారం నుంచి జిల్లాలో ఆలమూరు, కొత్తపేట, కాట్రేనికోన, అంబాజీపేట, పి.గన్నవరం, మామిడికుదురు, రాజోలు, మల్కిపురం మండలాలలో ఉచిత పాలిటెక్నిక్, ఎపిఆర్‌జెసి, ఇంగ్లీష్ స్పోకెన్ కోర్సు, కెరియర్ గైడెన్స్ కోచింగ్ 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు అర్హులన్నారు.

సురేష్ మృతి తీరని లోటు

ప్రజాశక్తి-రామచంద్రపురం

కష్టకాలంలో ఉన్న ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. నెలపర్తిపాడు గ్రామంలో ఇటీవల మతి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లూరి సురేష్ బాబు సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ కోసం అలుపెరగని కృషి చేసిన వల్లూరి సేవలు చిరస్మరణీయమని, ఆయన అకాల మరణం తనను ఎంతగానో బాధించిందని తెలిపారు. యజమానిని కోల్పోయిన కుటుంబానికి తాము ఎప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.

టెన్నికాయిట్ అసోసియేషన్ కార్యదర్శిగా రవివర్మ

ప్రజాశక్తి - ఆలమూరు

జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని మోదుకూరుకు చెందిన విఎఎ చింతా రవివర్మను రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు పేరం రవీంద్ర, సెక్రటరీ కెఎన్‌వి.సత్య నారాయణను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర టెన్నికాయిట్ అసోసియేషన్ సభ్యులు వైడి.రామారావు, ఎ.కృష్ణ కుమారి, కుంచే రమేష్ రవివర్మకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలమూరులో రవివర్మ విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 25 నుండి 29 వరకు ఒడిషాలోని భువనేశ్వర్‌లో జరిగిన 46వ జాతీయస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారులు మెడల్స్ సాధించారన్నారు. మండపేటకు చెందిన లేగా త్రిమూర్తులు, పిల్లి రామారావు జాతీయస్థాయిలో 4వ స్థానం సాధించారని ఆయన తెలిపారు. ఈ పోటీలకు ఎపి టీమ్ మేనేజర్‌గా తాను వ్యవహరించానన్నారు. రిఫరీ కుంచే రమేష్ పాల్గొన్నారని తెలిపారు.

మధుకు ఉగాది పురస్కారం

ప్రజాశక్తి-కాట్రేనికోన

ఉగాదిని పురస్కరించుకుని ఫోటోగ్రఫి అకాడమీ ఆఫ్ ఇండియా జి. ఆర్. కె.పోలవరపు సాంస్కృతిక సమితి ఉగాది పురస్కారాలు అందించారు. లక్ష్మీవాడ గ్రామానికి చెందిన యువ కవి ఎలిపే మధు ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. ఆదివారం విజయవాడలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత పెనుగొండ లక్ష్మి నారాయణ ద్వారా మధు ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

ఉగాది కవి సమ్మేళనం

ప్రజాశక్తి - ఆలమూరు

సంధిపూడి వేణుగోపాల స్వామి ఆలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో భాగంగా కవి సమ్మేళనం నిర్వహించారు. బాల మందిరం వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించినకవితల పోటీల్లో విజేతలను సన్మానించి, సత్కరించారు. ఈ కవితా పోటీలకు మొత్తం 12 కవితలు వచ్చాయని, అందులో నాలుగు కవితలను బహుమతులకు ఎంపిక చేసి సత్కరించినట్లు ఆయన తెలిపారు. కవులు కామవరపు మల్లికార్జునరావు, సూర్య ఆకుల, ఎన్.శిరీష, గొడవర్తి శ్రీనివాసును సత్కరించారు. అనంతరం వారికి గ్రామ పెద్దలు తోరాటి చలపతి, సూరపురెడ్డి బాబ్జీ తదితరుల చేతుల మీదుగా సత్కారం నిర్వహించారు. తోరాటి చంటి, ఉడతా వెంకటేశ్వరరావు, వాసా దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విసనకర్రల పంపిణీ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని ర్యాలి అనూస్ హోమ్ వద్ద రావులపాలెం సామ్ అడ్వాన్స్ ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో తాటాకుల విసనకర్రలను ప్రముఖ సినీ నటులు గౌతమ్ రాజు, జోగి నాయుడు, నెల్లూరు హరిబాబు సోమవారం పంపిణీ చేశారు. ఫిజియో థెరపిస్ట్ డాక్టర్ మోహిత్ సీత, డాక్టర్ సూర్య చంద్రరావు, శ్యామ్, అన్నపూర్ణ పాల్గొన్నారు.

రాజేష్ కుటుంబానికి రమణారావు పరామర్శ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం పంచాయతీ పేరాయి చెరువుకు చెందిన ఐటిడిపి మండల కన్వీనర్ టిడిపి గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మధుర నరసింహమూర్తి కుమారుడు మధుర రాజేష్ ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని సోమవారం వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచె రమణారావు పరామర్శించారు. రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజేష్ చిన్న వయసులో ఆకస్మిక మతి చెందడం చాలా బాధాకరమన్నారు. రాజేష్ తండ్రి నరసింహమూర్తి, కుటుంబ సభ్యులకు రమణారావు తన ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపి ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆయన వెంట పినిపే జయరాజ్, నేరేడుమిల్లి శ్రీనివాసరావు, పందిరి సుబ్బరాజు, గంటా లక్ష్మీ వరప్రసాద్ తదితరులు ఉన్నారు.

CHANGE OF NAME

I, DIGUMARTHI PAVANI (Old Name), W/o. Digumarthi Raghu Kumar residing at D.No. 1-2-18B, Kondayyapeta, Peddapuram, Peddapuram Mandal, Kakinada District, PIN Code No. 533437. I have changed my name as **PAVANI GORIKAPUDI** (New Name) here after my name is **PAVANI GORIKAPUDI**, D/o. Gorikapudi Prasad.

నగరపంచాయతీ కార్యాలయము, ఏలేశ్వరం

ఆర్.ఒ.సి. నెం. 7/2025/ఎ1, తేది.31-03-2025

బహిరంగ వేలము నోటీసు

ఏలేశ్వరం నగరపంచాయతీకి సంబంధించిన రోజువారి మార్కెట్, వారపుసంత, కబేళ ఫీజులు వసూలు చేసుకొను హక్కునకు తేది: 08-04-2025 నుండి 31-03-2026 వరకు అనగా ఒక సంవత్సరం కాలం గుత్తకు ఇచ్చుటకు తేది: 07-04-2025 సోమవారం ఉదయం 11.00 గంటలకు ఏలేశ్వరం నగర పంచాయతి ఆవరణములో కమిషనరు వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వేరొక అధికారిచే గాని నగరపంచాయతీ కార్యాలయము నందు బహిరంగ వేలము నిర్వహించబడును. వేలములో పాల్గొనువారు ఈ దిగువ తెలిపిన విధంగా ధరావత్తు మరియు సాల్వెన్సీ సర్టిఫికెట్లు కార్యాలయమునకు సమర్పించవలెను.

వ. సం.	లీజకు ఇవ్వబడు మార్కెట్లు వివరములు	డిపాజిట్టు క్రింద చెల్లించవలసిన మొత్తం (రూ)	సమర్పించవలసిన సాల్వెన్సీ సర్టిఫికెట్టు మొత్తం పరిధి (రూ)
1.	రోజువారి మార్కెట్, వారపు సంతకు	60,000/-	6,00,000/-

సం/- **కమిషనరు**
ఏలేశ్వరం నగరపంచాయతి